విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 31, మార్చి 2024

నేడు కామ్రేడ్ రంగన్న వర్ధంతి

విశాలాంధ్ర–ఉరవకొండ: ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు స్వర్గీయ కామ్రేడ్ తమ్మినేని రంగన్న 6వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాల యంలో నిర్వహిస్తున్నట్లు పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జే మల్లికార్జున తెలిపారు. శనివారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాడు పేదల కోసం కమ్యూనిస్టు రంగన్న చేసిన సేవలు మరువలేనావన్నారు. రాకెట్ల నారా యణరెడ్డి, ప్యాపిలి కోటిరెడ్డితో కలిసి రంగన్న నిరుపేదల భూహక్కు కోసం భూస్వాములను ఎదురొడ్డి చేసిన పోరాటాలు ఎన్నటికీ మరువ లేమన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో రంగన్న కుమారుడు టి.రాజా, సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి పార్టీ, ప్రజా సంఘాల నాయకులు రంగన్న అభిమానులు, శ్రేయోభిలాషులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

అర్హులైన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర – రాప్తాడు: అర్హులైన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఎన్నికల నమోదు అధికారి వసంతబాబు సూచించారు. హంపాపురం సమీపంలోని ఎస్వీఐటీ ఇంజి నీరింగ్ కళాశాలలో విద్యార్థులకు శనివారం ఓటు హక్కు నమోదు, వినియోగంపై అవగాహన కల్పించారు. కళాశాల విద్యార్థులు ఏప్రిల్ 15 వరకు ఫామ్–6 ద్వారా తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవచ్చన్నారు. సమాజంలో అర్హులైన ఓటర్లను భాగస్వాములు చేసి, ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికలు పారదర్శకంగా, అక్రమాలకు తావివ్వకుండా ఓటింగ్ సరళి జరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని పిలుపునిచ్చారు. తహశీల్దార్ టి.సీతారాం, ఈడీటీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పక్కాగా అమలు చేయాలి

విశాలాంధ్ర–బొమ్మనహాల్: ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేయాలని తహశీల్దార్ రామాంజినమ్మ ఎంపీడీఓ విజయమ్మ ఆదేశించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉద్యోగులు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. ఎన్నికల నియమావళి పాటించాలన్నారు. కోడ్ ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో రాజకీయ ప్రకటనలు ఉన్న హెూర్డింగ్లు, పోస్టర్లు, కటౌట్లను తక్షణమే తొలగించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ప్రచారంలో పాల్గొంటే ఎన్నికల సంఘం వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు.

వైభవంగా శ్రీవారి పల్లకి ఉత్సవం

విశాలాంధ్ర – ఉరవకొండ: ఉరవ కొండ మండలం పెన్నాహెూబిలం లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ వారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరి గింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలవ దీర్చి ఆలయము చుట్టూ ప్రదక్షణ నిర్వ హించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో విజయ్ కుమార్, అర్చకులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర–కొత్తచెరువు: తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని మీర్జాపురం పంచాయతీలో నిర్వహించిన జయహెూ బిసి సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు మీర్జాపురం పంచాయతీ ప్రజలు మాజీ మంత్రి డాక్టర్ పల్లె కు పూల వర్షం కురిపించి అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ, ఏపి రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలనలో మట్టి, ఇసుక ,గ్రానెట్ ,ఖనిజ దోపిడీ రాజ్య సాగుతుందన్నారు .పుట్టపర్తి నియోజకవర్గంలో జగన్ తరహాలోనే దోపిడీచేస్తూ.భూదందాలరాయుడుగా వైసీపీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి శాశ్వతంగా ప్రజల మదిలో నిలిచిపోతారని అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ భూ సమస్య ఉంటే అక్కడ గద్ద లా వాలిపోయి ఆ భూమిని కొట్టేయడమే ఈ ఎమ్మెల్యే పని అన్నారు. నియోజవర్గ ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన సూపర్ సిక్స్ పథకం పేదలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపి ఉమ్మడి కూటమి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సామ కోటి ఆదినారాయణ కన్వీనర్లు రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి లక్ష్మీనారాయణ ,మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, టిడిపి నాయకులు నాగేందర్ ప్రసాద్, లక్ష్మీనారాయణ, బండ్లపల్లి కిష్టప్ప,సుధాకర్, గాజుల చంద్ర, బోయ రాజు, నాగేంద్ర, కిరణ్, సప్లైస్ రామ్మోహన్, సురేష్, వంశీ కిషోర్, వైవి మురళి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్, ఆయాలను పర్మినెంట్ చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర –తాడిపత్రి: అంగన్‌వాడీ టీచర్లను, ఆయాలను పర్మినెంట్ చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ఏఐటీయుసి నాయకుడు వెంకటరమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో నెహ్రు పార్కులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా అంగన్వాడి వర్కర్ల, ఆయాల సమస్యలు పరిష్కరించలేదన్నారు. పరిష్కరించక పోగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలపై అనేక పని బారాలు మోపుతున్నారు. రాబోవు రోజుల్లో ఏ ప్రభు త్వం అధికారంలోకొచ్చిన అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. 300ల జనాభా దాటిన మినీ సెంటర్‌ను మెయిన్ సెంట్రల్ గా మార్చాలన్నారు. పెరిగిన జనాభాకు అనుగు ణంగా అంగన్ వాడీ సెంటర్లను ఏర్పాటు చేయా లన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలన్నారు. సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. బీమా అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. అంగన్ వాడీలపై రాజకీయ వేధింపులు ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాసులు, ఉమా గౌడ్ పాల్గొన్నారు.

కేజీబీవీలో అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానం : ప్రిన్సిపాల్

విశాలాంధ్ర–ఉరవకొండ : 2024 -2025 విద్యా సంవత్స రానికి సంబంధించి ఇంటర్ మొదటి సంవత్సరం మరియు 6వ,తరగతికి సంబంధించి కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ఉరవకొండ కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎం.ధనలక్ష్మి తెలిపారు. శనివారం ఉరవకొండలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఏప్రిల్ 11వ తేదీ లోపల ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన అనాధలు,తల్లిదండ్రులు లేని పిల్లలు, నిరుపేద విద్యార్థులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థినిలు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. ఎంపి హెచ్ డబ్ల్యు ఫిమేల్ కోర్సుకి 6వ తరగతికి 40 సీట్లు మాత్రమే ఉంటాయన్నారు. ప్రవేశాలకు సంబంధించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల జాబితాను మాత్రమే పరిగణలోకి తీసుకుని అర్హులైన వారికి సీట్లు కేటాయిం చడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంటర్నెట్ సౌకర్యం లేని వారు. విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్లు తీసుకొని సంబంధిత కేజీబీవీ పాఠశాలకు వచ్చినట్లయితే ఆన్లైన్లో దరఖాస్తు చేస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు పాఠశాల ప్రిన్సిపాల్ ని పని వేళలో సంప్రదించి సమాచారం తెలుసుకోవాలని ఆమె తెలిపారు.

ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఎడిఫై పాఠశాల ప్రవేశాలు

- **తల్లిదండ్రులను నిలువునా దోపిడీ చేసిన వైనం**
- **ఏఐఎస్ఎఫ్ ఉద్యమంతో కదిలిన విద్యాశాఖ**

విశాలాంధ్ర– జేఎన్టీయూఏ: విద్య చీకటిని తరిమి కొట్టి అక్షర వెలుగులను నింపి దేశ ప్రగతి, అభ్యున్నతకు తోడ్పడుతుంది. విద్య వ్యాపారంగా మలుచుకుని ప్రమాణాలు, అనుమతులు, నిబంధ నలను ఉల్లంఘిస్తే అనంతపురం జిల్లాలోని బుక్క రాయసముద్రంలో వడి యం పేట గ్రామంలోని ఎడిఫై పాఠశాల యదేచ్ఛగా ప్రవేశాలు చేపట్టింది. అనంతపురం జిల్లాలో ఇంటర్నేషనల్ స్కూల్ అంటే చాలు. తల్లిదండ్రుల్లో ఆంగ్లంలో ప్రామాణికం సాధించి ఉన్నత వికాసం, ఉపాధి కలుగుతుందని తల్లిదండ్రులు పాఠశాలలో చెప్పే మోసపూరిత వ్యక్తులు, ప్రకటనలు నమ్మి దోపిడీకి గురవుతున్న వైనం వందలాదిగా ఉన్నాయి. ఎడిఫై పాఠశాల ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండానే ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు 2024-25 ప్రవేశాల ప్రక్రియను పూర్తి చేసింది. అనంతపురం పట్టణంలో తల్లిదండ్రులను మోసగించేందుకు పెద్ద ఎత్తున హెూర్డింగులను ఏర్పాటు చేసింది. పాఠశాలకు అనుమతి పత్రం ఉందా? లేదా పరిశోధత్వకంగా అన్వేషణ చేయకపోవడాన్ని ఆసరాగా చేసుకుంటూ ఉన్నారు. తల్లిదండ్రులను నిలువున దోపిడీ చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం, మౌన పాత్ర వహించడంతోనే పరోక్ష సహకారం అందిస్తూ ఉన్నారని మేధావులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

ఏఐఎస్ఎఫ్ ఉద్యమంతో కదిలిన విద్యాశాఖ : ఎడిఫై పాఠశాల ప్రభుత్వ అనుమతులు లేకుండానే ప్రవేశాలు చేపడుతున్నారని జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిబ్రవరి 23న ఆధారులతో సహా ఏఐఎస్ఎఫ్ అందజేసి ఫిర్యాదు చేసి, ఉద్యమిం చడంతో జిల్లా విద్యాశాఖ అధికారులు ఫిబ్రవరి 28న సీజ్ చేశారు. నగరపాలక మున్సిపాలిటీ కమిషనర్‌కు భారీ హెూర్డింగ్లపై ఫిర్యాదు చేశారు.

ప్రభుత్వ అనుమతి పొందిన పాఠశాలలోనే చేరాలి: డిఇవో బి. వరలక్ష్మి : ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలోనే విద్యార్థులు తల్లిదండ్రులు చేరాలని డిఇవో బి.వరలక్ష్మి అన్నారు. ఎడిఫై పాఠశాల ప్రభుత్వ ఎటువంటి అనుమతులు మంజూరు చేయలేదని ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో తల్లిదండ్రులు వారి పూర్తి బాధ్యతను వహించ వలసి ఉంటుందని అన్నారు. పాఠశాలకు అనుమ తుల పత్రాలను పరిశీలించి ప్రవేశాలు చేయాలన్నారు.

సిండికేట్ నగర్ సబ్ పోస్ట్ ఆఫీస్ ప్రారంభం

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: అనంత పురం పోస్టల్ డివిజన్ పరిధిలో శనివారం సిండికేట్ నగర్ (అనంతపురం) సబ్ పోస్ట్ ఆఫీసు జిల్లా పోస్టల్ సూపరింటెండెట్ వండాన హరి బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పోస్టల్ సూపరింటెండెట్ మాట్లాడుతూ ప్రజలు అందరూ సబ్ పోస్ట్ ఆఫీసును ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ శాఖ ఏఎస్పి అనురాధ, ఉమా మహేశ్వర, ధనుంజయ, పిఆర్వో ప్రమోద్ కుమార్ రెడ్డి, పోస్టల్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర–ఉరవకొండ: టీడీపీ ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ ఉరవకొండ నియోజకవర్గం అభ్యర్థి పయ్యావులకేశవ్ అన్నారు. ఉరవకొండ పట్టణంలో డ్రైవర్స్ కాలనీ, శివరామరెడ్డి, లక్ష్మీ నరసింహ కాలనీలో శనివారం ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. టీడీపీ మేనిఫెస్టోను, చంద్రబాబు అధికారంలోకి వస్తే అందించనున్న సంక్షేమ పథకాలను వివరించారు. వైసీపీని సాగనంపి.. టీడీపీని గెలిపించాలని ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఉరవకొండ పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యను అధికారంలోకి వస్తేనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలిసెట్ ఉచిత శిక్షణ

విశాలాంధ్ర–రాయదుర్గం రూరల్: పదవ తరగతి పరీక్ష లు రాసిన విద్యార్థులు పాలిసెట్ 2024 ప్రభుత్వం నిర్వహించే ప్రవేశ పరీక్షలకు ఉచిత శిక్షణ తరగతులు ఏర్పాటు చేయనున్నట్లు రాయదుర్గం శాంతినగర్ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్ ఎం. శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రత్యేక అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో శిక్షణ తరగతులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి 25వ తేదీ వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెల్ నెంబర్ 8500419914 ఇతర వివరాలకు సంప్రదించవలసిందిగా తెలిపారు.

కళ్యాణదుర్గం సమగ్ర అభివృద్ధితో ముందుకెళ్తాం

విశాలాంధ్ర – కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం మున్సిపాలిటీలోని 24 వార్డులు, నియోజకవర్గంలోని ఐదు మండలాలు సమగ్ర అభివృద్ధి నినాదంతో ముందుకు వెళ్తామని టిడిపి అభ్యర్థి సురేంద్రబాబు కుటుంబ సభ్యులు ఓటర్లకు భరోసా ఇస్తున్నారు. శనివారం పలు కాలనీల్లో పర్యటించిన సురేంద్రబాబు సతీమణి రమాదేవి, బావమరిది ధర్మతేజ, కుమారుడు యశ్వంత్ తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పీఠాన్ని అధిరోహించాలని ఇందుకోసం ప్రతి టీడీపీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్టీఆర్ కాలనీలో కళ్యాణదుర్గం టీడీపీ, జనసేన, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు గారి సతీమణి రమాదేవి, కోడలు ఇషితలు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో పాటు సురేంద్ర బాబు గెలిస్తే మున్సిపాలిటీలోని కాలనీకి సీసీ రోడ్లతో పాటు డ్రైనేజీలు, ఇంటింటికి కుళాయిలు వేయించి సమస్య లేకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కళ్యాణదుర్గం మున్సిపాలిటీ టీడీపీ సీనియర్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

మానసిక అసమ్మతుల్యాతపై అవగాహన

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: ప్రపంచ మానసిక అసమతుల్యతా దినోత్సవం సందర్భంగా మార్చి శనివారము, మానసిక విభాగమునందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు బైపోలార్ డిసార్డర్ గురించి, దానికి గల కారణాలు లక్షణాలు, చికిత్స, నివారణ తీసుకోవలసిన జాగ్రత్తలు డాక్టర్ శారద, అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్చార్జ్ హెచ్ఓడి వివరించారు. ఆర్ఎంఓ హేమలత మాట్లాడుతూ మానసిక వ్యాధులు గురించి అవగాహన ఎంతో అవసరం అని నర్సింగ్ విద్యార్థులకు, నర్సింగ్ స్టాఫ్ తప్పనిసరి అని తెలియజేశారు. అడిషనల్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో మానసిక వ్యాధులపై అవగాహనని పెంచి వివక్షని తగ్గించడం ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. బై పోలార్ అంటే రెండు దశల లక్షణాలు ఉండటమే అని అందులో ఒకటి మేనియా, మేనియాలో విపరీతమైన ఎనర్జీ లెవెల్స్, గొప్పలు చెప్పడం, నిద్ర అవసరం లేదు అనుకోవడ, స్థాయికి మించిన ఖర్చు చేయడం, విపరీతమైన ఆత్మవిశ్వాసం ఉంటాయని మరో దశలో డిప్రెషన్ నందు మేనియానికి వ్యతిరేకంగా ఎనర్జీ లేకపోవడం ఆత్మవిశ్వాసం లేకపోవడం నిద్రలేమి, ఆత్మహత్య ఆలోచనలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో బై పోలార్ పోస్టర్ ని సూపర్డెంటెండెంట్ ఆవిష్కరించారు. బై పోలార్ డే ముఖ్య ఉద్దేశం సమాజంలో బైపీలర్ డే పై అవగాహన పెంచి వివక్షను తగ్గించడమే. ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్.ఎం.వో డాక్టర్. పద్మజా, డాక్టర్. హేమలత, డాక్టర్. శారద అసోసియేట్ ప్రొఫెసర్ మరియు మానసిక విభాగ వైద్యులు నర్సింగ్ సూపర్డెంటెండెంట్, హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలను వేధిస్తున్న ఆర్పీ

విశాలాంధ్ర–తాడిపత్రి: సమాజంలో ఉన్న పేదరికంను నిర్మూలిం చడానికి, మహిళలను అభివృద్ధి పరచడానికి అప్పటి ప్రభుత్వం రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు మెప్మా సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఈ మెప్మా సిబ్బంది గ్రామాలలో, పట్టణంలో పేద మహిళలైన పది మంది మహిళలను ఒక గ్రూపుగా నిర్ధారించి ఆ గ్రూపుకు లీడర్, ఉప లీడర్ ఏర్పాటు చేసి. గ్రూపులుగా ఉన్న మహిళా సంఘాలకు పట్టణ స్థాయిలో ఆర్పి, సిఓ, సీఎంఎం మెప్మా సిబ్బంది మహిళా సంఘాలకు రుణాలు ఇప్పిస్తూ ఉంటారు. మహిళా సంఘా లకు రుణాలు ఇప్పించాలంటే మెప్మా సిబ్బంది ఆర్పి, సిఓ, సీఎంఎంలు సంతకాలు చేసి రుణాలు మంజూరు చేయిస్తుంటారు. తాడిపత్రి మున్సిపాలిటీలోని మెప్మా సిబ్బంది దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. పట్టణం లోని పాత బస్టాండ్ ఆంజనేయ స్వామి విగ్రహం ఉన్న గాంధీ నగర్ కాలనీకి చెందిన ఒక ఆర్పి ఆ కాలనీలోని మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేయకుండా సతాయి స్తున్నట్లు మహిళ సంఘాల మహిళలు గత కొద్ది రోజుల క్రిందట మున్సిపాలిటీలోని వార్డు కౌన్సిలర్ ఛాంబర్ కు వెళ్లి అవార్డు కౌన్సిలర్ కు విషయం చెప్పి తమ ఆవేదన వ్యక్తం చేసినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీన్ని చూసిన ప్రజలు ప్రభుత్వం మహిళల అభివృద్ధి చెందడానికి రుణాలు మంజూరు చేస్తుంటే ఇలా మెప్మా సిబ్బంది ఆర్పి, సిఓ, సీఎంఎంలు మహిళా సంఘాలను సతాయించడం ఎంతవరకు సమంజసం అని ఆ కాలనీలోని ప్రజలు, మహిళా సంఘాలు బహిరంగంగా చర్చించుకుంటు న్నారు. కావున ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులైన క్షేత్రస్థాయిలో పరిశీలించి మహిళా సంఘాల రుణాలు మంజూరు చేయకుండా సతాయిస్తున్న ఆర్పిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై సిఎంఎం తులసిని వివరణ కొరకు పలుమార్లు ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

అభివృద్ధి, సంక్షేమం జగనన్నతోనే సాధ్యం : వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి

విశాలాంధ్ర–శింగనమల: ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉంటేనే అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, లేకపోతే రాష్ట్రం అధోగతి పాలవుతుందని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు తెలిపారు. బుక్కరాయసముద్రం మండల పరిధిలోని ఆనంతసాగర్ కాలనీ, విజయ నగర్ కాలనీలలో మన ఊరికి మన వీరా కార్యక్రమంలో భాగంగా గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. స్థానిక పార్టీ శ్రేణులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, నిరుపేద కుటుంబం నుంచి మీ బిడ్డగా వస్తున్నా తనను గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం వైసిపి అభ్యర్థి ఎం. వీరాంజనేయులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి తో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులు బాగు పడుతున్నాయని, తమ పిల్లల చదువులు మెరుగు పడుతున్నాయని, ప్రతి గుండె చెబుతోందన్నారు. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం వద్దని అడ్డుకున్న చంద్రబాబు నాయుడుకు బుద్ధి చెప్పాలన్నారు. ప్రజలని మోసం చేయటానికి పొత్తులతో వస్తున్న టీడీపీని ఇంటికి సాగానంపాలన్నారు. ఇచ్చిన మాట ప్రకారం జగన్మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. రానున్న ఎన్ని కలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నని మరో సారి ముఖ్యమంత్రిగా చేసుకుంటే ప్రస్తుతం అంది స్తున్న సంక్షేమ పథకాలు ఇలానే కొనసాగు తాయన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమిదే విజయం

విశాలాంధ్ర బ్యూరో – అనంతపురం : 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి పార్టీలు కేంద్ర రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తాయని కళ్యాణదుర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. శనివారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్లుగా కేంద్రంలో ఉన్న అధికార ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని వాటిని ముందుకు తీసుకెళ్లడానికి ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి టీడీపీతో జతకట్టిందని చెప్పారు. స్థానిక నాయకులతో కలిసి నియోజకవర్గంలో విజయబావుట ఎగురువేస్తామని సురేంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. కొందరు టిడిపితో లబ్ధి పొందినప్పటికీ వారేదో పార్టీ వల్ల నష్టపోయామని పార్టీ మారి పోతున్న వారి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. కూటమికి రోజు రోజుకు ఆదరణ పెరుగుతున్న విషయం అందరికీ తెలిసిందేనని సురేందర్ బాబు అన్నారు. చంద్రబాబు మోడీ జోడి బాగుందని ప్రజలు కూడా ఓటు వేయబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మల్లారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ దేవరాజ్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర–రాయదుర్గం రూరల్: ఎన్నికల కోడ్ ఉల్లంగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాయదుర్గం తాహసిల్దార్ చిట్టిబాబు పేర్కొన్నారు. కార్యాలయంలో శనివారం చౌక ధాన్య డిపో డీలర్ల, ఎం డి యు ఆపరేటర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ కార్యకలాపా కు పాల్గొన రాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ రఘు, చౌక ధాన్య డిపో డీలర్లు, ఎండియు ఆపరేటర్లు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 31, మార్చి 2024

ఫెడరల్ బ్యాంకు ఖాతాదారులకు విశేష సేవలందిస్తోంది

విశాలాంధ్ర-ధర్మవరం: ఫెడరల్ బ్యాంక్ ఖాతాదారులకు విశేష సేవలను తప్పక అందిస్తుందని శ్రీ మాంటి స్టోరీ ఎలైట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ కె. కృష్ణ భరత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ధర్మవరంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫెడరల్ బ్యాంకును వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అదేవిధంగా రంగం శ్రీనివాసులు, చార్టెడ్ అకౌంట్ లో వరుసగా ఏటీఎం ను షేప్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యక్షురాలు అండ్ ఏరియా అధినేత్రి స్వాతి ప్రియ అధ్యక్షత వహించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సిల్క్ సిటీకి ఈ బ్యాంకు ఎంతో సేవలు చేయడానికి ముందుకు రావడం జరిగిందని తెలిపారు. భారత దేశంలో 138వ బ్రాంచ్తో తన శాఖ నెట్వర్క్ ను దూకుడుగా విస్తరింప చేసిందని తెలిపారు. 1500 శాఖలతో మైలురాయిని అధిగమిం చిందని, తిరుపతి క్లస్టర్లో ఇది 12వ శాఖ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖాధిపతి ఆకురాతి, ఓం సాయి, వెంకట నరేంద్ర, బృంద సభ్యులు, స్థానిక కస్టమర్లు, బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సత్య కుమార్ వెనుక పరిటాల శ్రీరామ్ ఉన్నాడు, అది మరిచిపోవద్దు : పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర - ధర్మవరం: సింబల్ మాత్రమే మారిందని మిగిలింది అంతా సేమ్ టు సేమ్ అని సత్య కుమార్ వెనుక పరిటాల శ్రీరామ్ ఉన్నాడు అని అది మరిచిపోవద్దని పరిటాల శ్రీరామ్ అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని టిడిపి కార్యాలయంలో వారు టిడిపి నాయకులకు కార్యకర్తలకు వాడు ఇన్చార్జిలకు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్యకర్తలకు అప్పుడు ఎప్పుడు తాను అండగానే ఉంటానని, ఓటమి తర్వాత పారిపోయే వ్యక్తిని కాదు అని వారు స్పష్టం చేశారు. త్యాగం మాటల్లోనే కాదు చేతల్లోనూ కూడా నేను చూపిస్తాను అని తెలిపారు. ధర్మవరం పేరు ఇప్పటికే ఢిల్లీలో వినిపిస్తోందని ఎన్నికల తర్వాత అది మారు మ్రో గాలనిని వారు పిలుపునిచ్చారు. ఏప్రిల్ నాలుగవ తేదీన ధర్మవరంకు టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ రానున్నారని వారు తెలిపారు. పొత్తులో భాగంగా ధర్మవరం టికెట్టు బిజెపి వెళ్లిన నేపథ్యంలో నిరాశలో ఉన్న పార్టీ శ్రేణులకు వారి ధైర్యాన్ని ఇచ్చారు. బిజెపి అభ్యర్థిగా బరిలో దిగబోతున్న సత్య కుమార్ కు అన్ని రకాలుగా కాము సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ముందుగా బత్తలపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తాడిమర్రి బత్తల పల్లి మండల నాయకులతో సమావేశమయ్యారు. ధర్మవరం నియోజకవర్గ తనకు చాలా పాటలు నేర్పిందని వాస్తవంగా ఐదేళ్ల క్రితం ఉన్న పరిటాల శ్రీరామ్ వేరు, ఇప్పుడు ఉన్నది వేరని వారు తెలిపారు. తల్లి, తండ్రి, గురువు, తర్వాత నాకు నాలుగవ గురువు ధర్మవరం టిడిపి నేతలేనని అన్నారు. పొత్తులో భాగంగా మనం టికెట్టు త్యాగం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, నాయకులు కార్యకర్తలు ఎవరు బాధపడే పని లేదని వారు ఓదార్చారు. పార్టీ శ్రేణులు ఎవరు అధైర్య పడవద్దని అప్పుడు ఎప్పుడూ ధర్మవరం నియోజకవర్గ నాయకులకు అండగా నేను తప్పక ఉంటానని తెలిపారు. ముఖ్యంగా సత్య కుమార్ ఒక జాతీయస్థాయి నాయకుడని అలాంటి వ్యక్తి ఈ ప్రాంతానికి రావడం మనకు ఎంతో మంచిది అని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలన్న ఆశయాలని సత్య కుమార్ ద్వారా మనం సాధించవచ్చునని వారు తెలిపారు. కొంత మంది వైసీపీ నాయకులు అప్పుడే తమ ఆటలు మొదలు పెట్టారని వారందరికీ హెచ్చరించి చెప్పండి అని శ్రీరామ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సత్య కుమార్ని గెలిపించాల్సిన బాధ్యత మనదేనని తెలిపారు. మీరు గతంలో ఎంత ధైర్యంగా ఉన్నారో అంతకు మించిన ధైర్యంగా ఉండవచ్చునని దీనికి నాది హామీ అని శ్రీరామ్ వాక్యానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్లో భోజనపు ఏర్పాట్లు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని రైల్వే స్టేషన్లో పాడేరు నుండి పుట్టపర్తి ప్రశాంతి నిలయం కు రైల్లో వెళుతున్న వారికి పట్టణంలోని శ్రీ సత్య సాయి భజన మండలి వారు 200 మందికి భోజనపు ప్యాకెట్లను వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి భజన మండలి నిర్వాహకులు మాట్లాడుతూ పుట్టపర్తి బాబా ఆశీస్సులతో దాతల సహాయ సహకారములతోనే 200 మంది ప్రయాణికులకు భోజనం అందించడం మాకెంతో సంతోషాన్నిచ్చిందని వారు తెలిపారు. అనంతరం రైల్వే స్టేషన్ మాస్టర్ నరసింహనాయుడు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి భజన మండలి వారు చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలు మరుపురానివని తెలుపుతూ వారికి రైల్వే శాఖ తరపున కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి భజన మండలి సభ్యులు కన్వీనర్ సాంబశివుడు, శేషాచారి, లక్ష్మీనారాయణ, నాగిరెడ్డి జనార్ధన పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం

విశాలాంధ్ర-పెనుకొండ : మండల పరిధిలోని శెట్టిపల్లి పంచాయతీ ,బ్రాహ్మణ కాలువ, బొజ్జి రెడ్డి పల్లి గ్రామాల్లో శనివారం హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బి కే పార్థసారథి మరియు ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. టిడిపి సూపర్ సిక్స్ కార్యక్రమం భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యను తెలుసుకొని బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ సూపర్ సిక్స్ పథకాలను తెలియజేస్తూ కర పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సవితమ్మ మాట్లాడుతూ శెట్టిపల్లి గ్రామం పంచాయతీ అభివృద్ధి చెందిందంటే అది ఒక తెలుగుదేశం పార్టీలోనే, వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందని అన్ని వర్గాల ప్రజల కోసం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టారని ,జగన్ తన మోసాలని టిడిపికి అంట కట్టి చెప్పిన అబద్ధమే 100 సార్లు చెప్పడం జగన్ నైజమని దుయ్యబట్టారు. మద్యం నిషేధం చేశాకే ఓట్లు అడుగుతానని మాట ఇచ్చి మడమ తిప్పారని విమర్శించారు. మూడు లక్షల ఉద్యోగాలు, సిపిఎస్ రద్దు హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని విద్యుత్ ఛార్జీల తొమ్మిది సార్లు పెంచి కోట్ల భారం నిరుపేదలపై పై వేసింది నిజము కాదా అని ప్రశ్నించారు. ఉచిత ఇసుకను రద్దుచేసి వేల కోట్ల కుంభకోణం చేశారని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేని అసమర్థుడు మోసగాడు జగన్ అని సవితమ్మ విమర్శించారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో మీ రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా సవితమ్మను, ఎంపీ అభ్యర్థి పార్థసారథిని అఖండ మెజారిటీతో గెలిపించాలని మళ్లీ మన ప్రాంతానికి సాగునీరు, తాగు నీరు ,మరిన్ని పరిశ్రమలు రావాలంటే నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకుంటేనే మరింత అభివృద్ధి చెందుతుందని తెలియసారు. టీడీపీ కన్వీనర్ సిద్దయ్య, ప్రసాద్, సూర్యనారాయణ, వెంకటరాముడు, జనసేన పార్టీ నాయకులు కుమార్, రాజేష్, మహేష్ , కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దివ్యాంగులకు వైద్య పరీక్షలు : డీఈవో

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎల్సికేపురంలో గల విభిన్న వంతుల పాఠశాలలో డీఈఓ మీనాక్షి దేవి ఆధ్వర్యంలో పాఠశాలలోని నూరు మంది వికలాంగులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు లలిత, రాణమ్మ, చంద్రకళ, వికలాంగుల విద్యార్థులకు అన్ని భాగాలపై వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి పరికరాలను త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు. ఇటువంటి వైద్య పరీక్షలు నిర్వహించుట మాకు ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్ నాయక్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం నాగప్ప, కోఆర్డినేటర్ ఆనందబాబు, టీచర్లు సరస్వతి, మల్లికార్జున, శ్రీలత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు సమ న్యాయం చేయడమే ధ్యేయం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గ ప్రజలకు సమన్యాయం చేయడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం ఐదవ వార్డు 25వ వార్డులకు చెందిన కౌన్సిలర్లు ఇన్చార్జి నాయకుల ఆధ్వర్యంలో 170 కుటుంబాలు టిడిపి నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారందరికీ పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ప్రభుత్వము చేయని అభివృద్ధి పనులను ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి చేసి చూపించాడని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని. ఇప్పటికే బడుగు బలహీన వర్గాలకి, కుల మతాలకు అతీతంగా, రాజకీయ పార్టీలకు అతీతంగా నవ రత్నాల పథకాలను అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కిందని తెలిపారు. నియోజక వర్గంలో సీఎంతో చర్చించి వందల కోట్లు నిధులను తెచ్చి అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి వైసీపీ అధిక మెజారిటీతో గెలిపించి, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని మరోసారి చేయాలని వారు పిలుపునిచ్చారు. 170 కుటుంబాలలోని వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు మాకు నచ్చినందునే పార్టీలో చేరడం జరిగిందని, నిరంతరం పార్టీ అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వార్డు కౌన్సిలర్లు, ఇన్చార్జులు, నాయకులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

పురాతన దేవాలయానికి పూర్వ వైభవం తీసుకొస్తాం

- లక్షల రూపాయల నిధులతో మరమ్మతులు పూర్తి చేసాం
- లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమానందం
- చౌడేశ్వరి ఆలయ ధర్మకర్త కేశవమూర్తి వెల్లడి

విశాలాంధ్ర-లేపాక్షి: వందల ఏళ్ల చరిత్ర కలిగిన దేవాలయానికి పూర్వ వైభవం కోసం నిరంతరం కృషి చేస్తామని చోళసముద్రం గ్రామంలో వెలిసిన చౌడేశ్వరిదేవి దేవాలయం కోరిన కోర్కెలు తీర్చే మహా అమ్మవారిని లేపాక్షి ఆలయం కమిటి చైర్మన్ కరణం రమానందన్, చోళసముద్రం ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్, ఎన్నారై కేశవమూర్తి తెలిపారు. చౌడేశ్వరిదేవి ఆలయంలో రెండు రోజులుగా జరిగిన అమ్మవారి పునఃప్రాణ ప్రతిష్ట కార్యక్రమం విజయవంతం కావడం పట్ల శనివారం మధ్యాహ్నం చౌడేశ్వరిదేవి ఆలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతు దేవాలయం నిర్మించి ఇప్పటికి 507 సంవత్సరాలు కావాస్తుందని, 40 సంవత్సరాల క్రితం అమ్మవారికి ప్రాణ ప్రతిష్ట నిర్వహించడం జరిగిందన్నారు. మరో 40 సంవత్సరాల వరకు ప్రాణ ప్రతిష్ట కొనసాగడం కోసం చైర్మన్ రమానందన్ నేతృత్వంలో ఈ కార్యక్రమంను నిర్వహిం చడం జరిగిందన్నారు. కొటిపి, మధుగిరి మారెమ్మ తదితర దేవాలయాల్లో చేసిన పనులను ఆదర్శంగా తీసుకుని 6 నెలలు పాటు ఆలయంను అత్యంత సుంద రంగా తీర్చిదిద్దామని గుర్తు చేసారు. విజయనగర రాజుల కాలంలో వున్న శ్రీకృష్ణ దేవరాయలకు కొడుకును ఇచ్చిన చౌడమ్మ అనే పేరు కూడా ఈ దేవాలయంకు వుందన్నారు. ఒక గ్రామదేవతగా ఇంతటి ప్రాచుర్యం పొందిన దేవాలయం ఇదే అన్నారు. సుమారు రూ.10 లక్షల వ్యయంతో ఈ దేవాలయంను అభివృద్ధి చేసామని, ఉగాది, నవరాత్రి, పౌర్ణమి రోజుల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయని, లేపాక్షి ఆలయంకు విచ్చేసిన పర్యాటకులను ఈ దేవాలయంకు వచ్చేవిధంగా కృషి చేస్తామని, ఈ దేవాలయంలో కల్యాణ మంటపంను ఏర్పాటు చేస్తామన్నారు. లేపాక్షి ఆలయం కమిటి చైర్మన్గా ఎన్నిక కావడం పట్ల తాను చేసుకున్న పూర్వజన్మ సుకృత ఫలమన్నారు. అంతేకాకుండా గ్రామీణా ప్రాంతాల్లో క్రీడల పట్ల ఆసక్తి వుండి ఆర్థిక స్థోమత లేని క్రీడాకారునలను ప్రోత్సాహి స్తామన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి : కలెక్టర్ అరుణ్ బాబు

విశాలాంధ్ర-ధర్మవరం: డివిజన్ పరిధిలో ఎక్కడ కూడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తప్పక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయ సమావేశ భవనంలో అధికారులతో తాగునీటి సమస్య వివరణ ఉపాధి హామీ పనులపై వారు సమీక్ష జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో తాగనీటి సమస్య ఉత్పన్నమయ్యే గ్రామాలను ముందుగా గుర్తించి వెనువెంటనే తగు చర్యలు గైకొనేలా అధికారులు తమ విధులను నిర్వహించాలని తెలిపారు. విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. అలాగే వేసవిలో ఉపాధి హామీ కూలీలకు ఇబ్బందులు కలగకుండా పని ప్రదేశాలలో అన్ని సౌకర్యాలు ఉండేటట్లు చూసుకోవలసిన బాధ్యత అధికారులదేనని వారు స్పష్టం చేశారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి రోజు వారి కూలి 300 రూపాయలకు పెరిగిన విషయాన్ని కూలీలకు తప్పక తెలియ జేయా లన్నారు. అదే విధంగా సార్వత్రిక ఎన్నికల విషయంలో అందరూ తమ సహాయ సహకారాలను అందిస్తూ, ఎన్నికల నియమ నిబంధన ప్రకారం ప్రతి ఒక్కరూ నడుచు కోవాల్సిన బాధ్యత ఉందని వారు తెలిపారు. పోలింగ్ బూత్ కేంద్రాలలో అన్ని వసతులు ఉండేటట్లు తప్పక పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించేలా చర్యలు గైకొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్, ఆర్ డబ్ల్యు ఎస్-వెంకటనారాయణ, డ్రామా పీడీ. విజయప్రసాద్, స్థానిక ఎమ్మార్వో రమేష్, డివిజన్ పరిధిలోని ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-ధర్మవరం: పాలీసెట్-24కు ఉచిత శిక్షణ పాలీసెట్ ప్రవేశ పరీక్షలకు పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జేవి. సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులు ఏప్రిల్ 1వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ప్రతిరోజు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణా కాలములో స్టడీ మెటీరియల్ కూడా ఉచితంగా ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ స్టడీ మెటీరియల్ను అనుభవజ్ఞులైన అధ్యాపకులచే శిక్షణ అండ్ మాకు టెస్టులు జరిపి అత్యుత్తమ ర్యాంకు సాధించే విధంగా తయారు చేయడం జరిగిందని తెలిపారు. కావున పదవ తరగతి పరీక్ష వ్రాసిన లేదా ఇదివరకే పదవ తరగతి పాసైన విద్యార్థులు అందరూ కూడా అర్హులేనని తెలిపారు. పాలీసెట్ పరీక్షలు ఏప్రిల్ 27వ తేదీన ఉంటుందని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

గర్భావతులు జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: గర్భవతులు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిపిహెచ్ఎన్ఓ వీరమ్మ, డిపిఓ నాగరాజు, డేటా మేనేజర్ సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎంఐఎస్ వాలిడేషన్ లో భాగంగా మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పోతుకుంట ఆరోగ్య ఉప కేంద్రమును వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గర్భవతులకు బాలింతలకు యుక్త వయసులో ఉన్న ఆడపిల్లలకు అందుతున్న సేవలు గూర్చి వారు ఆరాధిశారు. అలాగే కొద్ది మందికి రక్త పరీక్షలు నిర్వహించి వారిలో హిమోగ్లోబిన్ శాతాన్ని క్రాస్ చెక్ చేయడం కూడా జరిగిందని తెలిపారు. ఆరోగ్య వైద్య సేవలు యొక్క వివరాలను ఆన్లైన్లో సరిగా నమోదు చేస్తున్నారా లేదా అని వారు తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ దిలీప్ కుమార్, సూపర్వైజర్ జయతున్ని, ఏఎన్ఎం శ్యామల, ఎమ్మెల్యే హెచ్ పి గౌతమి, ఎంపీహెచ్ఏ ఆంజనేయులు తోపాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసంద్రంలా.. భూతప్పల ఉత్సవం

విశాలాంధ్ర-రొళ్ల: మండల కేంద్రంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం భూతప్పల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయానికి సమీపంలోని ఆంధ్ర, కర్ణాటక తదితర ప్రాంతాల నుండి భక్తులు వేల సంఖ్యలో రావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరి సాయి శనివారం ఉదయం మారుతి కాలనీ సమీపంలోని ముత్తరాయ స్వామి ఆలయంలో భూతప్పలు ప్రత్యేక పూజలు చేసుకుని మేళ తాళాలతో పాదాల బండ వద్ద నుంచి నృత్యం చేసుకుంటూ బయలుదేరారు. అంతకుముందే భక్తులు మడి స్నానాలు ఆచరించి తడి దుస్తులతోనే భూతప్పల కాలాస్పర్శ కోసం వారు వచ్చే మార్గంలో కిలోమీటర్ల మేర బోర్లా పడుకున్నారు. వారి మీదుగా భూతప్పలు కాలు మోపుతూ ముందుకు కదిలారు ఇలా చేయడం వల్ల దీర్ఘకాలిక తమ సమస్యలు మరియు సంతాన భాగ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం అనంతరం లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చేరుకున్న భూతప్పలు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అనంతరం అక్కడి నుంచి ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం వద్ద బొరుగులు రాసిలో బొరుగులు భుజించారు. తర్వాత లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపన వెలసిన భూతప్పల ఆలయం వద్దకు చేరుకొని ఆలయంలో భూతప్పలను కూర్చోబెట్టారు. ఉత్సవాలకు హాజరైన భక్తులకు పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో భక్తులకు త్రాగునీరు నీడ విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించారు. అదేవిధంగా వైకాపా సోషల్ మీడియా కో కన్వీనర్ హుణసేకుంట ఆనంద్ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్.నళినిరంగేగౌడ, సర్పంచ్ లక్ష్మమ్మ, కుంచిటిగా ఒక్కలిగా డైరెక్టర్ నేత్రావతి వైస్ ఎంపీపీ నాగరాజు, వైస్ సర్పంచ్ ఎల్.కే పల్లి రాజు, వైకాపా నాయకులు బ్యాడగేరి లోకేష్, టి.డి పల్లి మధు, నాగేంద్ర, తిప్పేమల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

భక్తుల మనోరధం నెరవేర్చే బ్రహ్మ రథోత్సవం

నరసింహ నామ స్మరణతో మార్మోగిన ఖాద్రీ పురం

విశాలాంధ్ర-కదిరి: ఎనిమిది వందల పైబడి చరిత్ర కలిగిన దివ్య క్షేత్రం శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ క్షేత్రం. దేశంలోని నవ నారసింహ క్షేత్రాల్లో ఒక్కటైనా కదిరి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు పక్షం రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగుతాయి. దక్షిణ భారతదేశంలోని నవ నరసింహ క్షేత్రాలలో ఒకటైన ఖాద్రీ క్షేత్రంలో నిత్య పూజ కైంకర్యాలతో దేదీప్యమానమై స్వయంబుగా కొలువుదీరిన శ్రీ ఖాద్రీ లక్ష్మీ నర సింహ స్వామి బ్రహ్మ రథోత్సవం శనివారం జన సందోహం మధ్య అంగరంగ వైభవంగా జరిగింది.ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు పార్థ సారథి ఆచార్యులు నరసింహ ఆచార్యులు శ్రీవారికి నిత్య కైంకర్యానంతరం మంట పోత్సవం జరిపి రధారోహణం గావించి పుణ్యాహవాచనం, బలిహరణ, కుంభ హారతి ఉదయం 7:20 నుంచి 8.10మధ్య అనురాధ నక్షత్రం మేష లగ్న పుష్కరాంశంలో బ్రహ్మ రథం ముందుకు కదిలింది.బ్రహ్మ రథోత్సవంలో కుటాగుల, గజ్జల రెడ్డిపల్లి, మూర్తి పల్లి, కౌలేపల్లి గంగిరెడ్డి పల్లి గ్రామ ప్రజలు మొద్దులు వేయగా ముందు ముందు వైపు భక్తులు మోకులు (తాళ్లు) లాగతు రథోత్సవాన్ని తిరుమా డ వీధులలో జిల్లా వాసులే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు జయ జయ సింహా, జయ నార సింహా అంటూ స్వామి రథాన్ని ముందుకు లాగారు. రథంపై ఊరేగే స్వామి వారిని ముక్కోటి దేవతలు వీక్షిస్తుంటారని ప్రతీతి. రథం పైకి దవనం మిరియాలు చల్లి మొక్కుకుంటే రుగ్మతలు పోయి శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. అంతేకాకుండా మల్లె పూసినట్లు సాగే కదిరి నరసింహుని రథోత్సవంతో తిరుమలేశుడు పందుం మిరియాలతో తలకు పట్టు వేసుకొంటారని గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారంలో ఉంది. రథాన్ని లాగుతున్న భక్తులకు ఎండ వేడిమి నుండి ఉపశమనం కల్గించ దానికి వాటర్ పాకెట్లు, మజ్జిగ పాకెట్లు పంపిణి చేసారు. మధ్యాహం 1.30 గంటలకు స్వామివారి రథోత్సవం కుదిటికి చేరింది. తిరుమాడ వీధులలో రథాన్ని తిలకించడానికి అన్ని మిద్యలు, మేడలు, వీదులు భక్త జన సందోహంతో కిట కిట లాడింది. దాదాపు మూడు లక్షల మంది భక్తులు రథోత్సవం తిలకించడానికి వచ్చారని అంచనా. భక్తుల కోసం పట్టణంలో అడుగడుగున అన్నదాన కార్యక్రమాలను దాతలు ఏర్పాటు చేశారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్ధారెడ్డి తో పాటు, మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెస్ పార్థ సారథి, కందికుంట వెంకటప్రసాద్,ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాలలో అతి పెద్ద రథం : తెలుగు రాష్ట్రాలలో అతిపెద్ద బ్రహ్మరథం కదిరి రథం (తేరు). ఈ రథం సుమారు 540 టన్నుల బరువు 37.5 అడుగుల ఎత్తు కలదు. గతంలోనే పీఠం వెడల్పు 16 అడుగులు ఉంటుంది. రథంపై సుమారు 256 శిల్ప కళాకృతులను టేకుతో అందంగా చెక్కారు.

దవనం మిరియాలు ప్రత్యేకత : బ్రహ్మరథోత్సవం రోజున రథం పై దవనం మిరియాలు చల్లి మొక్కుకుంటే శరీర రుగ్మతలు పోయి శుభాలు కలుగు తాయని భక్తుల నమ్మకం. అంతేకాకుండా కదిరి కుంకుమ, కదిరి మల్లెలు ఇష్టపడని మగువలు లేరని,అందుకే వీటికి ప్రత్యేక స్థానం ఉందని ప్రతీతి.

భారీ బందోబస్తు : ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డిఎస్పి శ్రీలత తెలిపారు ముగ్గురు డిఎస్పీలు, 10 మంది సీఐలు, 15 మంది ఎస్సైలు, 210 మంది సివిల్, 90 మంది ఏఆర్ పోలీసులు, వందమంది హెూం గార్డులతో నియమించినట్లు డీఎస్పీ తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 31, మార్చి 2024

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

- నీటి వృధాపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి
- పెండింగ్ లేకుండా అవసరమైన చోట తాగునీటి పథకాలకు మరమ్మత్తు పనులు చేపట్టాలి
- ఎప్పటికప్పుడు తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలి

విశాలాంధ్ర-పామిడి: గార్లదిన్నె, పామిడి మండలాల్లో తాగునీటి పథకాలను పరిశీలించి, వేసవికాలంలో తాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం గార్లదిన్నె మండల కేంద్రంలో ఉన్న, కల్లూరు గ్రామం వద్ద నున్న పెన్నా నదిలో తాగునీటి పథకాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పామిడి మండల కేంద్రంలో ఉన్న శ్రీసత్యసాయి మంచినీటి పథకం పంప్ హౌస్‌ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి ఎద్దడి ఎదురుకాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సేవ్ వాటర్ క్యాంపెయిన్ చేపట్టాలని, నీటి వృధాపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో తాగునీటి పథకాలను పరిశీలించి ఎక్కడైనా మరమ్మత్తులు ఉంటే చేపట్టాలని, పైప్లైన్ల లీకేజీలు, బోర్ల మరమ్మత్తులు పూర్తి చేయాలన్నారు. గార్లదిన్నె, పామిడి మండలాల పరిధిలో ఎన్ని తాగునీటి పథకాలు ఉన్నాయి, ఎన్ని పనిచేస్తున్నాయి, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. గార్లదిన్నె మండల కేంద్రంలో ఉన్న తాగునీటి పథకాలు, పామిడి మండల కేంద్రంలో ఉన్న శ్రీ సత్య సాయి మంచినీటి పథకం పంప్ హౌస్ ద్వారా రోజుకి ఎన్ని లీటర్ల నీటిని సరఫరా చేస్తు న్నారు, ఎన్ని లీటర్ల నీరు సరఫరా చేయాల్సి ఉంది, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లేకుండా అవసరమైన చోట తాగునీటి పథకాలకు మరమ్మత్తు పనులు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ఇబ్బంది ఎదురు కాకుండా తాగునీటిని ప్రజలకు సరఫరా చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎక్కడ తాగునీటికి ఇబ్బంది ఉంది అనేది అధికారులు ముందుగానే తెలుసుకోవాలని, సమస్యను పరిష్కరించాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, డిపిఓ ప్రభాకర్ రావు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ జవహర్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కల్యాణి, ఎంపీడీవో వెంకటమ్మ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

వైసీపీని గెలిపించి రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: ప్రజలు ఫ్యాను గుర్తుకు ఓటువేసి సహకరించాలని వైకాపా అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని లింగమనహళ్ళి, మడేనహళ్లి, జాజరకల్లు, హీర్దేహాళ్, లక్ష్మిపురం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. అనంతరం ఆయన ఆయా గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ ఫ్యాను గుర్తుకు ఓటువేసి వేయించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేశాడన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని ప్రజలు మరోసా ఎన్నుకోవాలని, నియోజకవర్గం అభివృద్ధికి మెట్టు గోవిందరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రంలో మార్కెట్ యార్డ్ చెర్మెన్ బోజరాజ్ నాయక్, కన్వీనర్ వన్నూర్ స్వామి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి, విద్యా కమిటీ చెర్మన్ తొండే వెంకటేష్, హేమంత్ రాజ్, జాజరకల్లు సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, సందీప్, ఓబుళాపురం మల్లికార్జున , హనుమాపురం శివరాంరెడ్డి, గన్ని గౌడ, గంగిరెడ్డి, శివకుమార్, అంజిరెడ్డి, కురుబ ఆనంద్, గొల్ల సురేష్, కల్యం సురేష్, నాగరాజ్, చిత్రయ్య, హిర్దేహల్ మంజు, జయరామ పులకుర్తి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి : సీఐ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఈ సార్వత్రిక ఎన్నికలలో భద్రతాపరంగా భరోసా కల్పిస్తాం... స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని రాయదుర్గం సిఐ శ్రీనివాసులు తెలిపారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు రాయదుర్గం మండలం కొంతానపల్లి గ్రామంలోను, శని మహాత్ముని దేవాలయం ఏరియాలలో కేంద్ర సాయుధ బలగాలచే కవాతు నిర్వహించారు. ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమణ, బిఎస్ఎఫ్ అధికారి మనోజ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మండల మైనార్టీల ఖాజీగా యూసుఫ్ వలి ఎంపిక

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: బొమ్మనహాళ్ మండల మైనార్టీల వివాహాల కమ్యూనిటీకి ఖాజీగా కల్లుహెరాళ గ్రామానికి చెందిన యూసుఫ్ వలి ఎంపికైనట్లు దర్గాహెనూర్లు గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు మాహబుబ్ బాష తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ మైనారిటీస్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, అనంతపురం జిల్లా కలెక్టర్ నుండి బొమ్మనహాళ్ మండల ఖాజీగా నియామకం ఉత్తర్వులు వెలువడ్డాయని తెలిపారు. మండలంలో 4562 మంది ముస్లిం జనాభా ఉందని, ఈ కుటుంబాల్లో వివాహాలు నిర్వహించుటకు ఖాజీగా యూసుఫ్ వలిని ఎంపిక చేశారని అన్నారు. ముస్లిం కమ్యూనిటీకి మాత్రమే వివాహాలు చేయడానికి ఖాజీగా ఉంటారని తెలిపారు. మండల ముస్లిం ఖాజీగా ఎంపిక చేయడంలో మైనార్టీ నాయకులు, ముస్లిం కుటుంబాలు హర్షం వ్యక్తం చేశారు.

గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు

విశాలాంధ్ర- జెఎన్‌టీయూ : క్రమశిక్షణతోనే విజయ శిఖరాలను అధిరోహించగలరని రైల్వే సీఐ నాగరాజు, జేఎన్టీయూ ఎంబీఏ విభాగాధిపతి ప్రొ. టి నారాయణ రెడ్డి అన్నారు. శనివారం శ్రీ సాయి మాస్టర్ మైండ్ డిగ్రీ కళాశాలలో గౌరవ అధ్యక్షుడు బసయ్య ఆధ్వర్యంలో కాలేజీ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గమ్య సాధనకు కావలసిన నైపుణ్య ప్రమాణాలు, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలను, సృజనాత్మకతను, పుస్తకాల అన్వేషణను నిరంతరం కొనసాగించాలన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేష్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సంఘాలను వేధిస్తున్న ఆర్పీ

విశాలాంధ్ర-తాడిపత్రి: సమాజంలో ఉన్న పేదరికంను నిర్మూలిం చడానికి, మహిళలను అభివృద్ధి పరచడానికి అప్పటి ప్రభుత్వం రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు మెప్మా సిబ్బం దిని ఏర్పాటు చేశారు. ఈ మెప్మా సిబ్బంది గ్రామాలలో, పట్టణంలో పేద మహిళలైన పది మంది మహిళ లను ఒక గ్రూపుగా నిర్ధారించి ఆ గ్రూపుకు లీడర్, ఉప లీడర్ ఏర్పాటు చేసి. గ్రూపులుగా ఉన్న మహిళా సంఘాలకు పట్టణ స్థాయిలో ఆర్పి, సిఓ, సీఎంఎం మెప్మా సిబ్బంది మహిళా సంఘాలకు రుణాలు ఇప్పి స్తూ ఉంటారు. మహిళా సంఘా లకు రుణాలు ఇప్పించాలంటే మెప్మా సిబ్బంది ఆర్పి, సిఓ, సీఎంఎంలు సంతకాలు చేసి రుణాలు మంజూరు చేయిస్తుంటారు. తాడిపత్రి మున్సి పాలిటీలోని మెప్మా సిబ్బంది దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు విశ్వస నీయ సమాచారం. పట్టణం లోని పాత బస్టాండ్ ఆంజనేయ స్వామి విగ్రహం ఉన్న గాంధీ నగర్ కాలనీకి చెందిన ఒక ఆర్పి ఆ కాలనీలోని మహిళా సంఘాలకు రుణాలు మం జూరు చేయకుండా సతాయి స్తున్నట్లు మహిళ సంఘాల మహిళలు గత కొద్ది రోజుల క్రిందట మున్సిపాలిటీ లోని వార్డు కౌన్సిలర్ ఛాంబర్ కు వెళ్లి అవార్డు కౌన్సిలర్ కు విషయం చెప్పి తమ ఆవేదన వ్యక్తం చేసినట్లు ఆల స్యంగా వెలుగులోకి వచ్చింది. దీన్ని చూసిన ప్రజలు ప్రభుత్వం మహిళల అభివృద్ధి చెందడానికి రుణాలు మంజూరు చేస్తుంటే ఇలా మెప్మా సిబ్బంది ఆర్పి, సిఓ, సీఎంఎంలు మహిళా సంఘాలను సతాయిం చడం ఎంతవరకు సమంజసం అని ఆ కాలనీలోని ప్రజలు, మహిళా సంఘాలు బహిరంగంగా చర్చించు కుంటు న్నారు. కావున ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులైన క్షేత్రస్థాయిలో పరిశీలించి మహిళా సంఘాల రుణాలు మంజూరు చేయకుండా సతాయి స్తున్న ఆర్పిపై చర్యలు తీసుకో వాలని కోరారు. ఈ విషయంపై సిఎంఎం తులసిని వివరణ కొరకు పలుమార్లు ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

తాగునీటి సమస్య తీర్చలేనోడు ప్రాజెక్టులు కడుతాడా : పరిటాల సునీత

- ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాటలు విని జనం అసహ్యించుకుంటున్నారు
- 45 రోజుల తర్వాత తట్టా బుట్టా సర్దడానికి రెడీగా ఉండు
- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం: గ్రామాల్లో తాగునీటి సమస్య తీర్చలేని వాడు ప్రాజెక్టులు కడుతానంటూ బయలుదేరాడని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై మాజీ మంత్రి పరిటాల సునీత ఫైర్ అయ్యారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె చెన్నేకొత్తపల్లి మండలంలో పర్యటించారు. ముష్టికోవెల, సుబ్బరాయునిపల్లి, న్యామద్దల, చిన్నప్పేట, హరియాన్ చెరువు గ్రామాలకు వెళ్లిన ఆమెకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. కొన్ని గ్రామాల్లో పూల వర్షం కురిపిస్తూ హారతులు పట్టారు. ముష్టికోవెల గ్రామంలో ఒక మహిళ మాట్లాడుతూ గ్రామానికి తాగునీరు ఇవ్వలేని వ్యక్తి ఎమ్మెల్యేగా ఉన్నాడంటూ మండిపడ్డారు. పరిటాల సునీత మంత్రిగా ఉన్నప్పుడు ఐదేళ్ల పాటు చెరువులకు నీరు ఇచ్చి తాగునీటి సమస్య లేకుండా చేశారని ఆమె అన్నారు. అలాంటి వ్యక్తికి తాము ఓటు వేసేది లేదని ఆ మహిళ అన్నారు. మరోవైపు సునీత మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తేనే.. అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలలో మహిళలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ప్రతి నెల 15వందల ఆర్థిక సాయం, అలాగే ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. వారందరికీ 15వేల చొప్పున అమ్మకు వందనం సాయం చేయనున్నట్టు చెప్పారు. ఇక ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఐదేళ్ల పాటు నిద్రపోయి ఇప్పుడు మరోసారి అవకాశం ఇస్తే సోమరవాండ్లపల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తానంటూ బయలుదేరారని విమర్శలు చేశారు. ఈ ఐదేళ్లకు ఏ గాడిద పళ్లు తోమారని ప్రశ్నించారు. పైగా తాము ఏమీ చేయలేదని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఐదేళ్లలో తాము హంద్రీనీవా ద్వారా ఎన్నిచెరువులకు నీరందించామన్నది అందరికీ తెలుసున్నారు. పైగా మూడు సార్లు పేరూరు డ్యాంకు నీరు తెచ్చానని వచ్చి అబద్ధాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూరల్ ప్రాంతాలకు తాగునీరు, రోడ్లు వేయాలని ఎన్నికల ముందు షో చేసే బదులు ఈ ఐదేళ్లలో చేసి ఉండొచ్చు కదా అని నిలదీశారు. ఇలాపైకి అబద్ధాలు చెబుతూ లోపల భూకబ్జాలు, దౌర్జన్యాలు చేస్తూ కాలం గడిపావని ఇక నువ్వు ఇంటికి వెళ్లే టైం వచ్చిందని సునీత అన్నారు. 45రోజుల తర్వాత తట్టా బుట్టా సర్దుకుని పోవడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా గ్రామాలకు వెళ్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత సమక్షంలో పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయి. తాజాగా ముష్టికోవెల, సుబ్బరాయునిపల్లి గ్రామాలలో 20 కుటుంబాల వారు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. గ్రామస్థుల సమక్షంలో తాము తెలుగుదేశం పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నామని వారు అన్నారు. వారందరికీ సునీత కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మీ గ్రామంలో మెజార్టీ చూసి.. ప్రకాష్ రెడ్డి కంగుతినాలని పార్టీలోకి చేరిన వారితో అన్నారు. కచ్చితంగా మండలంలోనే అత్యధిక మెజార్టీ ఇస్తామని వారు అన్నారు. పార్టీలోకి చేరిన వారిలో తలారి నాగరాజు, కుమ్మర ఆదినారాయణ, తలారి నాగేంద్ర, నాగలక్ష్మి, శ్రీరాములు, ఎర్రమతి ఆంజనేయులు, కంచిశేటిపల్లి అంజనేయులు, రామన్న, బత్తిని చలపతి, గాజుల వెంకటేష్, పరంధామ, నిమ్మ పవన్ కళ్యాణ్, ఉప్పర నరసింహులు, వడ్డే రామాంజనేయులు, ఉప్పర రామకృష్ణ, నిమ్మ ఈశ్వరయ్య, మంగళ ముత్యాలప్ప, ఉప్పర చిరంజీవి, చాకలి నవీన్ తదితరులు ఉన్నారు..

సీఎం జగన్ కోసం వేలాదిగా తరలిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-రాప్తాడు: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సీఎం జగన్ చేపట్టిన ప్రచారంలో భాగంగా గార్లదిన్నె, అనంతపురం మీదుగా రాప్తాడుకు రాత్రి 8గంటలకు వచ్చిన సందర్భంగా వైసీపీ శ్రేణులు ఎన్నికల కదనోత్సాహంతో కదం తొక్కారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శంఖారావం పూరించిన సీఎం జగన్మోహన్ రెడ్డికి రాప్తాడు నియోజకవర్గ ప్రజలు రాప్తాడులో ఘన స్వాగతం పలికారు. బస్సు యాత్రకు అడుగడుగునా జననీరాజనాలు పలికారు. శనివారం గుత్తి, పామిడి, కల్లూరు, గార్లదిన్నె, అనంతపురం మీదుగా రాప్తాడుకు రాత్రి 8 గంటలకు చేరుకుంది. ఈ క్రమంలో దారి వెంట ఉన్న గ్రామాల ప్రజలు జగనన్న కోసం రోడ్లపైకి వచ్చి ఘన స్వాగతం పలికారు బస్సులో నుంచి జగన్ అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. బస్సు యాత్ర రాప్తాడు మండలంలోని 44వ జాతీయ రహదారి రాప్తాడు శివారులోకి రాగానే ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, ఆయన సోదరులు రాజశేఖర్ రెడ్డి, తోపుదుర్తి చంద్ర శేఖర్ రెడ్డి తో పాటు నియోజకవర్గ నాయకులు, కార్య కర్తలు ఘన స్వాగతం పలికారు. పండమేరు బ్రిడ్జి మీదుగా బస్సు యాత్ర రాప్తాడులోకి రావడంతో వైఎస్ఆర్ సర్కిల్లోని నాలుగు రోడ్ల కూడలి వరకు రోడ్డుకు ఇరువైపులా భారీ ఎత్తున మహిళలు, ప్రజలు తమ అభిమాన నాయకుడిని చూసేందుకు ఎగబడ్డారు. ఒక్క సారిగా జగన్ కనిపించడంతో రోడ్డుపై ఉన్న ప్రజల ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి. రోడ్డుపై ఉన్న ప్రతి ఒక్కరూ జై జగనంటూ నినాదాలు చేయడంతో జగన్నినాదం మారుమోగింది. బస్సు యాత్ర రాప్తాడు బస్టాండుకు చేరుకోవడంతో అక్కడ జగన్ కోసం వేచి ఉన్న ప్రజలు జై జగన్ జై జై జగన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి బోయే శాంతమ్మ, ఎమ్మెల్యే సోదరులు సీఎంకు పూల బొకేలు అందజేశారు. ఆరు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల ఎన్నికల విభాగం ఇన్చార్జి చిట్రెడ్డి సత్తిరెడ్డి, వైస్ ఎంపీపీ, కన్వీనర్ జూటూరు శేఖర్, కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముత్యాలప్ప సత్రం అద్దె పక్క దారి

- ఎన్నో ఏళ్ల నుండి అద్దె పక్కదారి పట్టిస్తున్న కొందరు నాయకులు
- చూసి చూడనట్టు గ్రామపంచాయితీ అధికారులు

విశాలాంధ్ర-పామిడి: పామిడి గ్రామ పంచాయితీ పరిధిలోని ఎద్దులపల్లి సర్కిల్ పక్కన పామిడి గ్రామ పంచాయితీకి సంబంధించిన ముత్యాలప్ప సత్రం పూర్వం అటుగా వెళ్ళే పాదచారులకు సేద తీరడానికి ఉండేది. అది కొందరు కుల కమిటీకి పలు రాజకీయ నాయకులు కావాలని అడిగితే అది మీకు ఇస్తే ఇంకొక్కరు వస్తారని, కుదరదని అప్పట్లో ఉన్న పంచాయితీ ప్రసిడెంట్ ఎన్వీఎస్ లక్ష్మి, పంచాయితీ అధికారులు కలిసి ఇవ్వడం కుదరదని జూలై 9 2007న తేల్చి చెప్పారు. ఇక నుండి ఈ స్థలం పామిడి గ్రామ పంచాయితీకి సంబందించినది అని, సత్రాన్ని నిర్మాణం చేపట్టి, వాటికి అయ్యే ఖర్చు గ్రామ పంచాయితీ భరించాలని తీర్మానించడం జరిగింది. కాలక్రమేణా అది కొందరు నాయకులు చేతుల్లోకి వెళ్లింది. దాదాపుగా గత 16 ఏళ్ల నుండి ఇతరులకు అద్దెలకు ఇచ్చి, దాని ద్వారా వచ్చే ఆదాయాన్ని రాయకీయ నాయకులే తీసుకుంటున్నారు. ఇటి విషయం నేటి వరకు పామిడి గ్రామ పంచాయితీ అధికారులకు తెలిసినా చర్యలు ఎందుకు తీసుకోవడంలేదని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. సత్రం నుండి పామిడి గ్రామ పంచాయితికి వచ్చే ఆదాయం దాదాపుగా నెలకు రూ.10 వేలు అనుకున్నా.. సుమారుగా 16 ఏండ్లు అవుతోంది. అంటే దాదాపుగా రూ.20 లక్షలు గండి కొట్టారు. ఇంత డబ్బుతు ఎవ్వరెవ్వరికి, ఎవ్వరూ స్వాహా చేశారో అర్థం కావడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారు, ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి నిర్మాణం చేపట్టి పంచాయితీకి ఆదాయం చేకూర్చేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

సిండికేట్ నగర్ సబ్ పోస్ట్ ఆఫీస్ ప్రారంభం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంత పురం పోస్టల్ డివిజన్ పరిధిలో శనివారం సిండికేట్ నగర్ (అనంతపురం) సబ్ పోస్ట్ ఆఫీసు జిల్లా పోస్టల్ సూపరింటెండెట్ వందాన హరి బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పోస్టల్ సూపరింటెండెట్ మాట్లాడుతూ ప్రజలు అందరూ సబ్ పోస్ట్ ఆఫీసును ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ శాఖ ఏఎస్‌పి అనురాధ, ఉమా మహేశ్వర, ధనుంజయ, పిఆర్వో ప్రమోద్ కుమార్ రెడ్డి, పోస్టల్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-ఉరవకొండ: టీడీపీ ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ ఉరవకొండ నియోజకవర్గం అభ్యర్థి పయ్యావులకేశవ్ అన్నారు. ఉరవకొండ పట్టణంలో డ్రైవర్స్ కాలనీ, శివరామరెడ్డి, లక్ష్మీ నరసింహ కాలనీలో శనివారం ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. టీడీపీ మేనిఫెస్టోను, చంద్రబాబు అధికారంలోకి వస్తే అందించనున్న సంక్షేమ పథకాలను వివరించారు. వైసీపీని సాగనంపి.. టీడీపీని గెలిపించాలని ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఉరవకొండ పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యను అధికారంలోకి వస్తేనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలిసెట్ ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: పదవ తరగతి పరీక్ష లు రాసిన విద్యార్థులు పాలిసెట్ 2024 ప్రభుత్వం నిర్వహించే ప్రవేశ పరీక్షలకు ఉచిత శిక్షణ తరగతులు ఏర్పాటు చేయనున్నట్లు రాయదుర్గం శాంతినగర్ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్ ఎం. శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రత్యేక అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో శిక్షణ తరగతులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి 25వ తేదీ వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెల్ నెంబర్ 8500419914 ఇతర వివరాలకు సంప్రదించవలసిందిగా తెలిపారు.

ఎన్డీఏ కూటమిదే విజయం

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి పార్టీలు కేంద్ర రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తాయని కళ్యాణదుర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే సురేంద్రబాబు అన్నారు. శనివారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్లుగా కేంద్రంలో ఉన్న అధికార ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని వాటిని ముందుకు తీసుకెళ్లడానికి ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి టీడీపీతో జతకట్టిందని చెప్పారు. స్థానిక నాయకులతో కలిసి నియోజకవర్గంలో విజయబావుట ఎగురువేస్తామని సురేంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. కొందరు టిడిపితో లబ్ధి పొందినప్పటికీ వారేదో పార్టీ వల్ల నష్టపోయామని పార్టీ మారి పోతున్న వారి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. కూటమికి రోజు రోజుకు ఆదరణ పెరుగుతున్న విషయం అందరికీ తెలిసిందేనని సురేందర్ బాబు అన్నారు. చంద్రబాబు మోదీ జోడి బాగుందని ప్రజలు కూడా ఓటు వేయబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మల్లారెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ దేవరాజ్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఎన్నికల కొడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: ఎన్నికల కోడ్ ఉల్లంగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాయదుర్గం తాహసిల్దార్ చిట్టిబాబు పేర్కొన్నారు. కార్యాలయంలో శనివారం చౌక ధాన్య డిపో డీలర్ల, ఎం డి యు ఆపరేటర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ కార్యకలాపా కు పాల్గొన రాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ రఘు, చౌక ధాన్య డిపో డీలర్లు, ఎండియు ఆపరేటర్లు పాల్గొన్నారు.